క్లుప్తంగా

భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని వినతి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో రజక సంఘం భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరుతూ ఆదివారం రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలె నాగరాజు, మాజీ సర్పంచ్ దయాకరాచారి, కేతరాజు గోపాల్, సామకూర రాజయ్య, కేతరాజు అచ్చయ్య, రావుల స్వామి, సామకూర యాదయ్య, రావుల ముత్యాలు, లింగస్వామి, బాలకృష్ణ, శేఖర్, నాగరాజు, రామదాసు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

మోత్కూరు : పట్టణంలో సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పర్యటించనున్నట్లు ఆ పార్టీ బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జున రైతు సేవా సహకార సంఘం కార్యాలయం వద్ద గోదాం నిర్మాణ పనులకు, గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అడ్డగూడూరు: మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులతో పాటు గృహలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

మట్టి సేకరణ

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో మట్టిని సేకరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్‌గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువకులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా ప్రశాంత్

తుర్కపల్లి: మండలంలోని గంధమల్ల పరిధిలోని ఇంద్రానగర్ గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా ప్రశాంత్‌ను నియమిస్తూ మండల యూత్ అధ్యక్షుడు బాలుయాదవ్ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లేపు రమేశ్, గంధమల్ల గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

ఆలేరురూరల్ : మండలానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాధవి వెంకటేష్, కౌన్సిలర్లు బేతి రాములు, నర్సింహులు, బాలస్వామి, కుండె సంపత్, బింగి రవి, సత్తయ్య, బాలయ్య, మహేష్, కృష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాను జయప్రదం చేయాలి

రాజాపేట : అక్టోబర్ 3న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న 1969 తెలంగాణ ఉద్యమకారుల మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ తొలి ఉద్యమ కారుడు పుల్లంగారి సిద్దయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్నాకు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో తొలి, మలి ఉద్యమకారులు పాల్గొన్నారు.

గొంగిడి సునీత గెలుపునకు కృషి చేస్తాం



గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి చిత్రపటంతో ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళలు

రాజాపేట : ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత గెలుపునకు కృషి చేస్తామని మండలంలోని జాల గ్రామం క్షత్రియ రాజ్‌పుత్ వంశీయులు ఆదివారం ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి చిత్రపటంతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్‌పుత్ మహిళలు ఠాకూర్ కృష్ణా బాయి తదితరులు పాల్గొన్నారు.

'పదవులు అనుభవించి పార్టీని మోసం చేసిన ద్రోహి సామేల్'

మోత్కూరు : బీఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర స్థాయి పదవులు అనుభవించి పార్టీని మోసం చేసిన ద్రోహి మందుల సామేల్ అని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇసుక రవాణా అనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ విధానమన్నారు. అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మోత్కూరు : మండలంలోని పనకబండ మాజీ సర్పంచ్ సూదగాని పాండు గౌడ్ తండ్రి స్వామి గౌడ్ ఇటీవల మృతి చెందాడు. ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు ఫౌండేషన్ సభ్యులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో సౌకర్యాలు కరువు

- తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక ప్రయాణికుల అవస్థలు
- క్యాంటీన్ నిర్వహణ అస్తవ్యస్తం
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



బస్టాండ్‌లో నిరుపయోగంగా ఉన్న ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్



పార్కింగ్ స్థలం లేక బస్టాండ్‌కు వెళ్లే మార్గంలో నిలిపిన వాహనాలు

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో కనీస వసతులు కరువయ్యాయి. తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక, బస్టాండ్‌లోని క్యాంటీన్‌లో టిఫిన్లు, భోజనాలు తయారు చేయకపోవడంతో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్ నిరుపయోగంగా మారడంతో ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా వాటర్ బాటిళ్లు విక్రయిస్తున్నప్పటికీ ప్రయాణికులు, డ్రైవర్, కండక్టర్లు వాటినే కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నారు. క్యాంటీన్‌లో బిస్కెట్లు, చిప్స్, పాప్‌కార్న్, వాటర్ బాటిళ్లు మాత్రమే విక్రయించేందుకు క్యాంటీన్ కాంట్రాక్టర్ ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. క్యాంటీన్ నిర్వాహకుడిపై ఆర్టీసీ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు.

ధ్వాన్నంగా బస్టాండ్ ఆవరణ

బస్టాండ్ ఆవరణలో పెద్ద పెద్ద మట్టి కుప్పలు, బండరాళ్లు, చెత్తాచెదారం పేరుకుపోయాయని, అధికారులు స్పందించి బస్టాండ్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్ చుట్టూ ప్రహరీ లేక పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని వాపోతున్నారు. పార్కింగ్ నిర్వహణ సరిగ్గా లేక బైక్‌లను బస్టాండ్ లోపలికి వెళ్లే ప్రధాన దారిలోనే పార్కింగ్ చేస్తున్నారు. బస్టాండ్ స్థలం ఆక్రమణకు గురవుతుందని, సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

హద్దులు ఏర్పాటు చేయాలి



బస్టాండ్ స్థలం ఆక్రమణకు గురికాకుండా సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలి. కార్గో పార్సిల్ సర్వీస్ ఏజెంట్‌కు కంట్రోలర్ రూంను అద్దెకు ఇవ్వడంతో నైట్ హాల్ట్ చేసే డ్రైవర్, కండక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. వారికి కనీస సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉంది.

– బుర్ర శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంఘం నాయకుడు

తాగునీటి సదుపాయం కల్పించాలి



మోత్కూరు బస్టాండ్‌లో ప్యూరిఫైడ్ వాటర్ సదుపాయం కల్పించాలి. బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అప్పుడప్పుడు దాహం తట్టుకోలేక వాటర్ బాటిళ్లు కొనుగోలు చేసి తాగుతున్నాం.

– సుంకరబోయిన రచన, విద్యార్థి, తేర్యాల, మోటకొండూర్

సమస్యలు పరిష్కరిస్తాం



మోత్కూరు బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం. క్యాంటీన్ నిర్వహణ సరిగ్గా లేదని కొంతమంది ప్రయాణికులు అంటున్నారు. క్యాంటీన్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకుంటాం. బస్టాండ్ చుట్టూ ప్రహరీ నిర్మాణం కోసం అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతాం.

– బందారం శ్రీనివాస్‌గౌడ్, డిపో మేనేజర్, యాదగిరిగుట్ట

మున్సిపాలిటీని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే



కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. వార్డుల వారీగా కాలనీల్లో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్ ఆలె నాగరాజు, మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కొయ్యడ శేఖర్, గ్యార కిష్టయ్య, తాడూరి పరమేష్ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు



మాట్లాడుతున్న సోమయ్య

భువనగిరి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రజలను మోసం చేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యుడు సోమయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సీపీఎం భువనగిరి పట్టణ రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం కేసీఆర్ వామ పక్షాల బంధాన్ని తోసిపుచ్చి అవకాశవాదంతో తమ కూతురు లిక్కర్ కేసు నుంచి బయటపడటానికి బీజేపీతో కుమ్మక్కై తమ రెండు నాలుక ధోరణి బయటపెట్టుకున్నాడని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. గత 14 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలకు వైద్యం అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి విఫలమయ్యాన్నారు. అంతకు ముందు పార్టీ జెండాను ఎగరవేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యు రాలు బట్టుపల్లి అనురాధ, బాలరాజు, మాతయ్య, రాజు, వెంకటేశం, ఎల్లయ్య, బాలకృష్ణ, అంజయ్య, మైసయ్య, స్వరూప, రాణిచ స్వప్న, జయమ్మ పాల్గొన్నారు.

పాపన్న విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

మునుగోడు : మండలంలోని పలివెల గ్రామంలో తెలంగాణ గౌడ సంక్షేమ ఆధ్వర్యంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్‌గౌడ్, సర్పంచ్ గజ్జల బాలరాజుగౌడ్, ఎంపీటీసీ చెర్కు కృష్ణయ్య, పలివెల అధ్యక్షుడు పంతంగి సందీప్, మండల అధ్యక్షుడు అనంత శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బొడ్డు రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కల్లూరి మల్లేశం

తుర్కపల్లి : మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మిషన్ భగీరథ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. కార్మికులకు ప్రతి ఒక్కరికి టార్చ్‌లైట్, హెల్మెంట్ ఇవ్వాలని, ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికులకు 8 గంటల పని అమలు చేయాలన్నారు. 20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, రైతు సంఘం జిల్లా నాయకుడు కొక్కొండ లింగయ్య, మాతయ్య, తూటి వెంకటేశం, మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు చంద్రమౌళి, బొమ్మలరామారం మండల అధ్యక్షుడు మహేశ్, బీబీనగర్ మండల అధ్యక్షుడు మహేశ్, తుర్కపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్, బాబు, శ్రీకాంత్, రాజు, కోట భాస్కర్, రవి, కిరణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

రామన్నపేట : వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి అన్నారు. ఆదివారం కుంకుడుపాముల గ్రామంలో జరిగిన పార్టీ బూత్ కమిటీ ఎన్నిక సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతిగడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొక్క యాదిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పులిగిల్ల పరమేష్ ఆవుల నరేందర్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ యాదవ్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

భువనగిరి : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామ శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తోటకూరి రమేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి కుచ్చుల భిక్షపతి, సంయుక్త కార్యదర్శిగా గజ్జి వీరస్వామి, ప్రచార కార్యదర్శిగా ఉడుత హనుమంతు యాదవ్‌లను ఎన్నుకున్నారు. సంఘం యూత్ అధ్యక్షుడిగా మణికంఠ యాదవ్, కార్యదర్శిగా గంగుల రాముల యాదవ్, కోశాధికారిగా గజ్జి శ్రీశైలం యాదవ్, అధికార ప్రతినిధిగా ఉడుత అశోక్, కార్యవర్గ సభ్యుడిగా తోటకూరి పాండులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడు చుక్కల శంకర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా గౌడ సంఘం కమిటీల ఎన్నిక

రామన్నపేట: మండలంలోని ఇంద్రపాలనగరం లక్ష్మీదేవి దేవాలయంలో ఆదివారం గౌడ సంఘం కమిటీలను గౌడ కులస్తులు పోటాపోటీగా ఎన్నుకున్నారు. ఒక వర్గం వారు అధ్యక్షుడిగా కొమ్మగోని వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా కప్పల రాజు, ప్రధాన కార్యదర్శిగా పెద్దగోని వెంకటేశం, కోశాధికారిగా వంగాల అరవింద్, గౌరవ అధ్యక్షుడిలుగా ఉయ్యాల యాదయ్య, గునుగంటి రామలింగం, గౌరవ సలహాదారులుగా కొమ్మగోని రాములు, పందుల శ్రీనివాస్, పందుల బుచ్చిదాస్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మగోని అశోక్, పందుల సంజీవ, కొడితం వెంకటేశం, లింగం, మాడ్గుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. కాగా మరో వర్గంవారు అధ్యక్షుడిగా మల్లం రాజయ్య, ఉపాధ్యక్షుడిగా కాటెపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిగా మల్లం మల్లయ్య, కోశాధికారిగా పెద్దగోని నర్సింహ, ఉప కోశాధికారిగా మాడ్గుల సాయికుమార్, కమిటీ సభ్యులుగా మట్ట యాదయ్య, సిద్దగోని ధర్మయ్య, భుక్తల లింగస్వామి, మల్లం వెంకటేశం, కాటెపల్లి రమేష్, నరేష్, మల్లం శివను ఎన్నుకున్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్ : ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలో మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మను దహనం చేశారు. రిజర్వేషన్ బిల్లులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఉపకోటాను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, వినోద్, అశోక్, నరేందర్, గాలయ్య, లింగస్వామి, సంజీవ్, రాకేష్, మహేష్, నరేందర్, నరేష్, శివ, విఘ్నేష్, శ్రీకాంత్, నరేష్, శివ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడిగా రవీందర్‌గౌడ్



నియామక పత్రాన్ని అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్‌ను నియమిస్తూ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆదివారం నియామకపత్రాన్ని అందజేశారు. ఉపాధ్యక్షుడిగా బిజిని మధు (ఆలేరు), బూర్గు సతీష్‌రెడ్డి (రాజాపేట), బందేల ప్రమోద్ (గుండాల), పుల్లెల లక్ష్మణ్ (తుర్కపల్లి), బెజ్జరబోయిన సత్యనారాయణయాదవ్ (ఆత్మకూరు(ఎం), దండు యాదగిరి (బొమ్మలరామారం), యేడపల్లి మహేష్, శివరాత్రి సాయి (యాదగిరిగుట్ట), బొట్ల శ్రీనివాస్ (మోటకొండూర్), సెక్రటరీ జనరల్‌లుగా బీబీనగరం లక్ష్మణ్, శారాజీ రాజేష్ యాదవ్, రాంపల్లి ప్రవీణ్‌గౌడ్ (యాదగిరిగుట్ట), గూడ మధు గౌడ్ (గుండాల), యంపాల సునీల్ రెడ్డి (మోటకొండూర్), జూకంటి వెంకటేష్ (ఆలేరు), భూక్యా సంతోష్ నాయక్ (తుర్కపల్లి), ప్రధాన కార్యదర్శులుగా ఎండీ ఉస్మాన్ (గుండాల), జివిలికపల్లి వెంకటేష్ (మోటకొండూర్), ధీరావత్ రాజుకుమార్ నాయక్ (బొమ్మలరామారం), గుండ్లపల్లి రంజిత్ గౌడ్, మహేందర్‌రెడ్డి (యాదగిరిగుట్ట), కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. త్వరలో యువజన సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

బీబీనగర్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. సమ్మెలో భాగంగా తహ కార్యాలయం వద్ద బతుకమ్మ ఆట ఆడుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, ధనలక్ష్మి, శారద, లీల, జ్యోతిలక్ష్మి, పద్మ, అరుణ, రహీమున్నీసా ఉన్నారు.

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తామని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు స్వప్న, బాలరాజు, పాండు, మల్లేశం, రాజు, రామకుమారి, శ్యామల, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ఎక్స్‌పో-23ను జయప్రదం చేయాలి



భూదాన్‌పోచంపల్లి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : హైదాబాద్‌లోని కేబీ కన్వెన్షన్ హాలులో అక్టోబర్ 6,7,8 తేదీల్లో నిర్వహించనున్న ఫొటోఎక్స్‌పో–2023 కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఫొటో ఎక్స్‌పో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కాలాగుణంగా ప్రతి ఏటా కొత్త కెమెరాలు కొనుగోలు చేయాల్సి వస్తుందన్నారు. కెమెరాలపై విధించిన 28శాతం జీఎస్టీ వల్ల ఫొటోగ్రాఫర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫొటో, వీడియోగ్రాఫర్లకు సబ్సిడీ రుణాలు, డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు, 50 ఏళ్లు నిండిన వారికి రూ.4వేల ఫించన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు గుద్దేటి పాండు, ప్రధానకార్యదర్శి కేమ విష్ణుమూర్తి, ఉపాధ్యక్షుడు రచ్చ సుధాకర్, సహాయ కార్యదర్శి రవ్వ నవీన్, కోశాధికారి చెక్క శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు దోర్నాల గణేశ్, సత్యనారాయణ, విఘ్నేష్, వంశీధర్, బాల్‌లింగం, చెక్క మల్లేశ్, సీత శ్రవన్, రత్నం, వెంకటాచారి, సురేశ్, నరేశ్, శ్రీను, స్వామి, ఉమాకాంత్, నాగేశ్, సంతోష్ ఉన్నారు.

చౌటుప్పల్ : అక్టోబర్ 06, 07, 08 తేదీల్లో ఎల్బీనగర్‌లోని కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించ తలపెట్టిన ఫొటోగ్రఫీ ఎక్స్‌పో కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం ఫొటో గ్రాఫర్ల సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తంబరేణి రవీందర్, తొర్పునూరి సాయిలు, సుక్క స్వామి, వనం బుషి, రాఘవేంద్ర, కందగట్ల కృష్ణ, శంకర్, గణేష్, రమేష్, కాటమరాజు, విశ్వనాథ్, చంద్రశేఖర్, మల్లేష్, రామచంద్రారెడ్డి, పరమేష్, శివ, రమేష్ తదితరులు ఉన్నారు.

పలువురికి ఆర్థికసాయం అందజేత



వలిగొండ : ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వలిగొండ : మండలంలోని ఎద్దులగూడెంకు చెందిన మునుకుంట్ల బాల్ శెట్టి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ సహకారంతో రూ. 10 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూడూరు వెంకటరెడ్డి, గూడూరు యాదిరెడ్డి, కాసుల బాలయ్య గౌడ్, మునుకుంట్ల భార్గవి పాండు, కొలను ధనమ్మ ప్రతాప్ రెడ్డి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర అశోక్ రెడ్డి,ఏనుగు మధుసూదన్ రెడ్డి, గూడూరు మహేందర్ రెడ్డి, మామిడి నరసింహారెడ్డి, గునిగంటి నరేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామానికి చెందిన గాదె బాబుకు ఆదివారం ఆయాన్స్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.12వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బోదుల మురళి, రిజ్వాన్, నర్సింహ, రవి, స్వామి, సుభాష్, నితిన్, గణేష్, తదితరులు ఉన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని లక్ష్మితండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధీరావత్ శ్రీను నాయక్ గుండెపోటుతో మృతి చెందాడు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీహరి నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధనావత్ సునీత రవీందర్ నాయక్, రామిడి జంగా రెడ్డి, మర్రి ఆగం రెడ్డి, శ్రీరాములు నాయక్, గుండు నాయక్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాలి నర్సింహ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, సర్పంచ్ బొడిగె శంకరయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం మోహన్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జింక జంగయ్య, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మచ్చ కృష్ణ, ప్రధానకార్యదర్శి చెక్క వెంకటేశ్, వార్డు సభ్యుడు మచ్చ ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గణపతి నవరాత్రోత్సవాలు

జిల్లా వ్యాప్తంగా గణేశ్ నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా ఆదివారం పలు గణపతి మండపాల వద్ద అన్నదానం చేశారు. గణేశ్ నిమజ్జనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : తాతానగర్‌లో వినాయక మండపం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి



బీబీనగర్ : పూజలు చేస్తున్న నారాయణరెడ్డి




పూజలు చేస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



మోత్కూరు : పూజలు చేస్తున్న భక్తులు



చౌటుప్పల్ : అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్‌కుమార్



భూదాన్‌పోచంపల్లి : గణపతి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న నేతాజీ యువజన సంఘం సభ్యులు

గ్రూపు-1 పరీక్ష రద్దు ప్రభుత్వ నిర్లక్ష్యమే

మోత్కూరు : గ్రూపు -1 పరీక్ష రద్దుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. 2022 అక్టోబర్ 3న టీఎస్పీఎస్సీ గ్రూపు- 1 పరీక్ష నిర్వహించిందన్నారు. పేపర్ లీకేజీ కారణంగా పరీక్ష రద్దయ్యిందని తెలిపారు. పరీక్షల రద్దుతో లక్షలాది మంది యువత తీవ్ర మనో వేదనకు గురయ్యారన్నారు. ఇప్పటికైనా సమర్థవంతమైన బోర్డు ఏర్పాటు చేసి నిరుద్యోగులు, యువతకు విశ్వాసం కలిగే విధంగా పారదర్శకంగా బోర్డు పరీక్షలు నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, వెండి యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

284 గృహలక్ష్మి ఇళ్లు మంజూరు

ఆత్మకూరు(ఎం): గృహలక్ష్మి పథకం కింద ఆత్మకూరు మండలానికి 284 ఇళ్లు మంజూరైనట్లు తహసీల్దార్ అడెపు అండాలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆత్మకూరు(ఎం)కు 53, కప్రాయపల్లికి 15, కొరటికల్‌కు 15, కూరెళ్లకు 15, లింగరాజుపల్లికి 10, మొదుగుకుంటకు 5, మొదుబావిగూడేనికి 6, మొరిపిరాలకు 10, పల్లెపహాడ్‌కు 15, పల్లెర్లకు 15, పోతిరెడ్డిపల్లికి 8, పుల్లాయిగూడేనికి 10, రాఘవాపురానికి 10, రహీంఖాన్‌పేటకు 15, రాయిపల్లికి 13, సారగండ్లగూడేఇకి 5, సర్వేపల్లికి 8, సింగారం గ్రామానికి 10, తిమ్మాపురానికి 8, తుక్కాపురానికి 8, టి. రేపాకకు 10, ఉప్పలపహాడ్‌కు 5, పారుపల్లి గ్రామానికి 15 ఇళ్లు మంజూరైనట్లు ఆమె పేర్కొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న బెజాడీ కుమార్

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బెజాడీ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు ఆలేరు ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కోసం ఎమ్మెల్యే ఎలాంటి ప్రయత్న చేయడం లేదన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం పోరాటం చేయడానికి సిద్ధం కావాలన్నారు. రెవెన్యూ డివిజన్‌కు కావాల్సిన అర్హతలు అన్ని ఆలేరుకు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు సబ్ డివిజన్ నాయకులు ఇక్కిరి కుమార్, సత్యనారాయణ, నరేష్, పాండు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలి

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రం లోని రైల్వే బ్రిడ్జి పై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయాలని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహర్ డిమాండ్ చేశారు. ఆదివారం భువనగిరి నుంచి జగదేవపూర్ కు వెళ్లే దారిలో గల రైల్వే ట్రాక్ పై ఉన్న ఫ్లైఓవర్‌పై గుంతలను చూపించారు. ఈ సందర్భంగా అతహర్ మాట్లాడుతూ బ్రిడ్జిపై నాణ్యత లేని రోడ్ వేయడంతో గుంతలు ఏర్పడి దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణం చేశారని ఆరోపించారు. అధ్వానంగా ఉన్న రోడ్డులో ప్రయాణించ లేక పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు.

అమరులకు నివాళి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో అమరుల యాదిలో సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జహంగీర్, సర్పంచ్ బీమగాని రాములు, రైతు సంఘం నాయకులు నర్సింహులు, పోశెట్టి, చంద్రయ్య, యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.